బడి బాధ్యతలు మహిళా సంఘాలకే

- ప్రభుత్వం జీఓ విడుదల
- అమ్మ ఆదర్శ కమిటీల ఎన్నిక
- ఎస్ఎంసీల రద్దు



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులు

మహబూబాబాద్ అర్బన్: సర్కార్ బడుల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. దీనిలో భాగంగా పాఠశాల స్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ విధానంపై విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ జీఓ నంబర్ 5 జారీ చేశారు. ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతుల కల్పనకు, నాణ్యమైన విద్య అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలతో కూడిన విలేజ్ ఆర్గనైజేషన్స్, పట్టణ ప్రాంతాల్లోని ఏరియా లెవల్ ఫెడరేషన్స్‌కు బడుల నిర్వహణలో భాగస్వామ్యం కల్పిస్తారు. శానిటేషన్, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనంతో సహా మొత్తం 10అంశాలను ఎంపిక చేసి వీటి నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు.

ప్రతి పాఠశాలకు గ్రామాల్లో గ్రామ సమాఖ్య, పట్టణాల్లో ప్రాంత సమాఖ్య అధ్యక్షురాలు పాఠశాల కమిటీకి చైర్‌పర్సన్‌గా ఉంటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ అండ్ కోఆర్డినేటర్‌గా ఉంటారు. 1నుంచి 10వ తరగతి చదివే విద్యార్థుల తరగతుల్లో ఒక ఎస్సీ, ఎస్టీ, బీసీలను ముగ్గురు కమిటీలకు సభ్యులుగా ఎన్నుకుంటారు. ఆ మహిళలు స్థానికంగా మహిళ సంఘాలల్లో సభ్యురాలుగా ఉండాలి. చైర్‌పర్సన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో ఉమ్మడి బ్యాంక్ ఖాతా తెరవాలి. ఇద్దరికి చెక్‌పవర్ ఉంటుంది. రూ.25వేల వరకు అయ్యే పనులకు టెండర్లు లేకుండానే పనులు చేయావచ్చు. రూ లక్ష దాటితే కలెక్టర్ పర్యవేక్షణలో బిల్లులు చెల్లించనున్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ఏర్పాటుతో ఇప్పటి వరకు పాఠశాల నిర్వహణను పర్యవేక్షించే స్కూల్ మెనేజ్‌మెంట్ (ఎస్ఎంసీ)ల కమిటీలు రద్దు అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. మానుకోట జిల్లాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 102 ఉండగా విద్యార్థులు 14,806 మంది ఉన్నారు. యూపీఎస్ పాఠశాలలు 121 ఉండగా విద్యార్థులు 8,627, ప్రైమరీ పాఠశాలలు 616 ఉండగా విద్యార్థులు 16,378 మంది, మొత్తం జిల్లా వ్యాప్తంగా 39,811 మంది విద్యార్థులు చదువుతున్నారు.

సంఘాల సభ్యులు చేయాల్సిన పనులు

- బడుల్లో మౌలిక వసతులు కల్పించడం
- ప్రభుత్వ బడులను బోలోపేతం చేయడం
- బాలికల మరుగుదొడ్ల నిర్మాణం
- తాగునీటి సౌకర్యం కల్పించాలి
- పరికరాలకు రిపేర్లు చేయడం
- టాయిలెట్లకు మరమ్మతులు
- తరగతి గదుల్లో విద్యుద్దీకరణ చేపట్టడం
- విద్యుత్ బిల్లులు భారం తగ్గించేందుకు సోలార్ ప్యానళ్ల ఏర్పాటు
- విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించడం, తదితర పనులు చేయాల్సి ఉంటుంది.

పాఠశాలల అభివృద్ధికి సంఘాలు దోహదం



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతీ ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుంది. పాఠశాలల అభివృద్ధికి సంఘాలు దోహదపడతాయి. జూన్ 10లోగా పాఠశాలలో పెండింగ్ పనులు పూర్తి చేసి కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి.

– పి. రామారావు, డీఈఓ, మానుకోట

విరిగిన విద్యుత్‌స్తంభం



గార్ల: మండలంలోని ముల్కనూరు గ్రామంలోని కొత్తపల్లి గట్టయ్య ఇంటి సమీపంలో చెట్టును నరుకుతుండగా చెట్టు విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్‌స్తంభం విరిగిపోయింది. దీంతో గ్రామంలో 3రోజులుగా విద్యుత్ సరఫరా నిలిపిపోయి గ్రామం అంధకారంలో ఉంది. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ లైన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి, విద్యుత్‌సరఫ రాను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వృద్ధులకు చేతికర్రల పంపిణీ

కేసముద్రం: మండలంలోని కేసముద్రంవిలేజ్‌లో రెడ్డిసంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ముదిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో 10మంది వృద్ధులకు చేతికర్రలను ఆదివారం ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షుడు ముదిరెడ్డి రఘోత్తంరెడ్డి, ఉపాధ్యక్షుడు పోలెపల్లి చెన్నారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకటాద్రిరెడ్డి, సత్తిరెడ్డి, ఎలుక శ్రీనివాస్‌రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా ఎల్లయ్య



నెహ్రూసెంటర్: ఎమ్మార్పీఎస్ దండోరా మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా జిల్లా కేంద్రానికి చెందిన కోండ్ర ఎల్లయ్య మాదిగను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా కోండ్ర ఎల్లయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

డీఎంహెచ్‌ఓకు బొకే అందజేత



గార్ల: జిల్లా డీఎంహెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన బి.కళావతిబాయిని ఆదివారం గార్ల మండలం ముల్కనూరు పీహెచ్‌సీ డాక్టర్ రాజ్‌కుమార్ యాదవ్ కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట డాక్టర్ నెహ్రూనాయక్, డాక్టర్ నవీన్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, సీహెచ్‌ఓ సక్కుబాయి, హెచ్‌ఎస్ రాధాకృష్ణ, ఏఎన్ఎం కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా రత్న పురస్కారం అందజేత



గార్ల/మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ జిల్లా ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్, గార్ల మండలం మర్రిగూడెం వేంకటేశ్వరస్వామి ఆలయం ఈఓ నందనం కవిత ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో భారతీయ ప్రతిభ రత్న పురస్కారం అందుకున్నారు. నందనం కవిత 70 మంది క్యాన్సర్ పేషెంట్లకు బర్త్‌డేలు చేశారు. అదేవిధంగా సామాజిక సేవలో భాగంగా ఆమె ఎంతోమంది నిరుపేదలకు విరాళాలు అందజేశారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



బయ్యారం: తమతో చదువుకున్న మిత్రుడు మృతి చెందడంతో బాధిత కుటుంబానికి మృతుడి స్నేహితులు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని అల్లిగూడెం గ్రామానికి చెందిన దార రాజ్‌కుమార్ 2000–01 బ్యాచ్ పదో తరగతి విద్యార్థి ఇటీవల అకాలమరణం చెందటంతో బాల్యమిత్రులు తమ వంతుగా రూ.38వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బాల్యమిత్రులు రవీందర్ నాయక్, సతీష్, వీరన్న, కృష్ణ, రవిరాజ్, రవిచందు, సుదర్శన్, సుధాకర్, ఐలయ్య, శివకుమార్, అశోక్, నరేష్, కమల్, వెంకి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెరువులో.. పెద్దచేప



గార్ల: గార్ల పెద్దచెరువులో ఆదివారం మత్స్యకారులు వేసిన వలకు 6కేజీల బంగారుతీగ చేప పడింది. ఈచేపను సీతంపేట పంచాయతీ అంకన్న గూడెం గ్రామానికి చెందిన భూక్యా సర్వేష్ రూ.900లకు కొనుగోలు చేశాడు. గార్ల పెద్దచెరువులో ఈ సీజన్‌లో ఇంతపెద్ద చేప దొరకడంతో చేపలు కొనుగోలు చేసేందుకు చెరువు వద్దకు వచ్చిన ప్రజలు ఈ చేపను వింతగా తిలకించారు.

ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి



కురవి: పెరిగిన ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల నోటిఫికేషన్లను సవరించి వేతనాలను పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. కనీస వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని తెలిపారు. వేతనాలను రూ.26వేలుగా నిర్ణయించాలన్నారు. కార్మికుల పాలసీ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, నాయకులు నాగభూషణం, గోపయ్య, చంద్రావతి, గోపమ్మ, శ్రీను, వనజ, జయమ్మ, పూర్ణ, కిషన్ పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి



మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న టౌన్ సీఐ దేవేందర్

మహబూబాబాద్ రూరల్: రౌడీ షీటర్లు, గొడవలు సృష్టించే వారు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ హెచ్చరించారు. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో మహబూబాబాద్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, గొడవలు సృష్టించే వారికి ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా టౌన్ సీఐ మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాల్లో జోక్యం చేసుకోవద్దని, శాంతియుతంగా ఉండాలని, చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సైలు అరుణ, శివ, బ్లూకోల్ట్స్ పీసీలు సత్రాం, రాంబాబు, నాగరాజు, వీరన్న పాల్గొన్నారు.

పట్టణంలో విస్తృత తనిఖీలు

పార్లమెంట్ ఎన్నికలు సమీపస్తుండడంతో పట్టణంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎన్నికలు జరిగే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకుగాను ముందస్తుగా తనిఖీలు, సందర్శనలు చేస్తున్నామని పేర్కొన్నారు. డబ్బులు తమ వెంట తీసుకువెళ్లటం విషయంలో, ప్రజలు ఎవరైనా సరే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నడుచుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

గూడూరు: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని సీఐ కె.బాబూరావు అన్నారు. మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం మండలంలోని పలువురు రౌడీ షీటర్లకు శాంతి భద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై సీహెచ్. నగేష్ పాల్గొన్నారు.

పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలి

కొత్తగూడ: ఇటీవల న్యూడెమోక్రసీ నాయకులపై పోలీసులు అక్రమంగా పెట్టిన పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు శ్రీశైలం డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన అంటూ విప్లవకారులపై అక్రమ కేసులు పెట్టి బీఆర్ఎస్ నిరంకుశ పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సోమన్న, మంగన్న, లక్ష్మయ్య, వెంకన్న, ఐలక్క, వెంకటమ్మ పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా జంపాల శ్రీను



గార్ల: బీజేపీ మండల అధ్యక్షుడిగా జంపాల శ్రీనును నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు ఆదివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి శ్రీను కృతజ్ఞతలు తెలిపాడు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



పెద్దవంగరలో పరీక్ష కేంద్రం

పెద్దవంగర: పదో తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానుండడంతో మండల కేంద్రంలో నిర్వహించే పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేశామని నోడల్ అధికారి బుదారపు శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించామని చెప్పారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే బీసీ గురుకుల 72 మంది విద్యార్థులు తొర్రూరులోని డివిజన్ కేంద్రంలో పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. మండలంలోని బొమ్మకల్లు, చిట్యాల, పెద్దవంగర, వడ్డెకొత్తపల్లి, అవుతాపురం గ్రామాల్లో జెడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ ఉండగా మొత్తం 164 మంది విద్యార్థులు పెద్దవంగర మండల కేంద్రంలో పరీక్షలు రాయనున్నారు. అరగంట ముందు పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్, జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ ఇన్‌చార్జ్ అధికారి బి.శ్రీనివాస్‌రావు ఆదివారం తెలిపారు. శిక్షణకు రిజర్వేషన్ల నియామకం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో దివ్యాంగులకు 5శాతం కేటాయించడం జరుగుతుందన్నారు. డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థులు నేటి నుంచి ట్రీమ్స్.తెలంగాణ.గౌట్.ఇన్ వెబ్‌సైట్‌లో ఏప్రిల్ నెల 12వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. స్క్రీనింగ్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న, ఉదయం 10 గంటలకు నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. వివరాలకు 91825 40680 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు అండగా సంఘం



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

మహబూబాబాద్: సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ మున్సిపు కాపు ప్రభుత్వ ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘం క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. చిన్న సమస్యలు ఉంటే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిష్కరించాలని, పెద్ద సమస్య ఉంటే రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పాటుపడుతుందన్నారు. ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు సంఘం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి శ్రీనివాస్, తూడి వెంకటేశ్వర్లు, ఆవుల కుమారస్వామి, వాసం శ్రీనివాస్, నరేందర్, వెంకటరావు, శ్రీనివాస్, నరేందర్, నారాయణ, నాగేందర్, మహేందర్, మల్లీశ్వరి పాల్గొన్నారు.

మూఢనమ్మకాలతో మోసపోవద్దు



కళాజాతలో మాట్లాడుతున్న ఎస్సై కరుణాకర్

దంతాలపల్లి: ప్రజలు మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దని, జీవితాలను కోల్పోవద్దని ఎస్సై కరుణాకర్ అన్నారు. మండలంలోని రేపోని గ్రామంలో శనివారం రాత్రి మూఢనమ్మకాలపై కళాజాతా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై పాల్గొని మాట్లాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీ పెరిగిన ఈ రోజుల్లో ప్రజలు మూఢనమ్మకాలను నమ్ముకుని ఆర్థికపరంగా నష్టపోతున్నారని అన్నారు. చిన్న పిల్లలతో వెట్టిచాకిరి, గుడుంబా, గంజాయి ఇతర ప్రభుత్వ నిషేధిత పదార్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాజాతా సభ్యులు, పోలీస్ సిబ్బంది ప్రకాష్, రెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ల ఏర్పాటుపై హర్షం



కేసముద్రం: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సంఘం నాయకులు

తొర్రూరు: ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటును హర్షిస్తూ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాగ మల్లయ్య, రాయపురం శ్రీను, నడిగడ్డ సావిత్రి, నాగమణి, మానస, రమ, వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

కేసముద్రం: రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కేసముద్రంవిలేజ్‌లో రెడ్డి సంఘం గ్రామకమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ముదిరెడ్డి రఘోత్తంరెడ్డి, ఉపాధ్యక్షుడు పోలెపల్లి చెన్నారెడ్డి, కార్యదర్శి కాంతాల వెంకట్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకటాద్రి, లింగారెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

కురవి: పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు గంధసిరి జ్యోతిబసు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ కేంద్రంలో మంచినీరు, టాయ్‌లెట్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించి, విద్యార్థులకు ఇబ్బందుల లేకుండా చూడాలన్నారు. అడ్మిషన్ల పేరుతో ప్రైవేట్ కాలేజీలు దందా నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో కొలిపాక వీరేందర్, నిమ్మశెట్టి మురళీ, చంటి, మహేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

శ్రీకాంత్‌గౌడ్ నియామకంపై హర్షం

మహబూబాబాద్ రూరల్: బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతి శ్రీకాంత్ గౌడ్ నియామకం అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మందుల బజార్‌లో సంబురాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ పిండ్రాల రామదాసు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వర్లు, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ శివ, నాయకులు అల్లి దుర్గేష్, కుమార్, బద్రి, ఉప్పలయ్య, బాలకృష్ణ, అంకుస్ పాల్గొన్నారు.

నేటినుంచి పది పరీక్షలు

చిన్నగూడూరు: నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ పూల్‌చందు తెలిపారు. చిన్నగూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్‌లో చిన్నగూడూరు కస్తూర్బా, హైస్కూల్, జయ్యారం, వీఎస్ లక్ష్మీపురం, ఎల్లంపేట ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 180 మంది హాజరుకానున్నట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గంగారం: మండలంలోని కామారం గ్రామానికి చెందిన చాట్ల సమ్మయ్య దంపతులకు సీఎం సహాయ నిధి రూ.49వేల చెక్కును ఆదివారం ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావుకు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ ఈసం రమ సురేష్ అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య, నాయకులు సాంబయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

యూత్ ప్రధాన కార్యదర్శిగా రాజు

చిన్నగూడూరు: కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా దాసరి రాజు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.

గుండెపోటుతో జీపీ కార్మికుడి మృతి

దంతాలపల్లి: గుండెపోటుతో గ్రామపంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్‌గా షేక్ హుస్సేన్(60) విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం విధులు నిర్వహించి సాయంత్రం ఇంటికి వెళ్లాడు. ఎండలో విధులు నిర్వహించడం ద్వారా అస్వస్థతకు గురై శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఫారెస్టు భూమిలో మంటలు



కేసముద్రం: మండలంలోని కాట్రపల్లి శివారులోని అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి మంటలు వ్యాపించాయి. రాత్రి సమయంలో చెలరేగుతున్న మంటలను చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఫారెస్టు భూమిలో మంటలు ఎలా అంటుకున్నాయనే విషయం తెలియరాలేదు. కాగా మంటలు దావనంలా వ్యాపించడంతో జామాయిల్ చెట్లు స్వల్పంగా దగ్ధమైనట్లు తెలిసింది.

గుడుంబా పట్టివేత

డోర్నకల్: మండలంలోని గుర్రాలకుంటతండాలో విక్రయించేందుకు సిద్ధం చేసిన గుండంబాను పట్టుకున్నట్లు డోర్నకల్ ఎస్సై సంతోష్‌రావు ఆదివారం తెలిపారు. సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి రూ.1200 విలువైన గుడంబాను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఎంపీ అభ్యర్థుల పూజలు

బయ్యారం: మహబూబాబాద్ ఎంపీ స్థానం నుంచి బరిలో నిలవనున్న రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇరువురు ఆదివారం బయ్యారంలోని రామాలయంలో పూజలు నిర్వహించటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుత ఎంపీ, బీఆర్ఎస్ అభ్యర్థిని మాలోత్ కవిత, కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ వేర్వేరుగా ప్రత్యేక పూజలు చేశారు.

ఫ్లెక్సీల తొలగింపు

డోర్నకల్: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, నాయకుల కటౌట్లు తొలగించారు. ఎన్నికల తేదీలు ఖరారు కావడం, కోడ్ అమలులోకి రావడంతో విగ్రహాలకు ముసుగులు ఏర్పాటు చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గార్ల: గార్ల సమీపంలోని చలివాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రామారావు ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.జీనత్ కుమార్ ఆదివారం తెలిపారు. గార్ల పాకాల ఏరు, తదితర ప్రాంతాల నుంచి ఎవరైనా అక్రమంగా ఇసుక తరలించిన వారిపై చట్టపరమైన చర్య తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

ఆర్థికసాయం

పెద్దవంగర: ఇటీవల మరణించిన మచ్చ యాకమ్మ కుటుంబానికి కాలనీకి చెందిన గాదె యాకయ్య, ఈదురు సత్యనారాయణ, చిన్న సైదులు, పెద్ద యాకయ్య, సోమయ్య, రాములు, శ్రీకాంత్, చిన్న వెంకన్న, జబ్బూరి యాకయ్య, కార్పాటి లక్ష్మయ్య చొరవతో రూ.5 వేల ఆర్థికసాయం అందజేసి తోడ్పాటు అందించారు.

ఇఫ్తార్ విందు

నర్సింహులపేట: మండల కేంద్రంలోని మసీద్‌లో ముస్లింలకు ఎస్సై గండ్రాతి సతీష్ ఏర్పాటు చేశాడు. ప్రార్థనల అనంతరం ఇఫ్తార్ విందులో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ముస్లీంలు మైనోద్దీన్, సలీం, ఖాజామీయా, నహీంపాషా, జహూర్, అమ్జద్, బుట్టు, జానీమియా, సాజీద్, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి మృతి

డోర్నకల్: మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన వల్లభనేని సీతయ్య(90) శనివారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్, మాజీ ఎంపీ బలరాంనాయక్‌తోపాటు పలు పార్టీల నాయకులు సీతయ్య మృతదేహం వద్ద నివాళులర్పించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కేసముద్రం: మండలంలోని ఇంటికన్నె గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజులపాటి మల్లయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సారయ్య ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, యాకయ్య, రాములు, అమరాజు అశోక్, ప్రభాకర్, రాజు, భిక్షపతి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గార్ల: గార్ల మండలం ముల్కనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులు ప్రభాకర్, సీతారామయ్య, శ్రీనివాసరావు, సత్యనారాయణ, విజయలక్ష్మి, నళిని, రంగారావులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.